**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.22-02-2017.**

## క్యాన్సర్ డిటెక్షన్ మొబైల్ వ్యాన్‌ను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్.

డాక్టర్ మోహన్ వంశీ ఒమేగా అసుపత్రి, హైదరాబాదు వారి సహకారంతో విజయవాడ రోటరీక్లబ్ వారు ఏర్పాటు చేసిన క్యాన్సర్ డిటెక్షన్ వ్యాన్‌ను ఈ రోజు అనగా ది.22.02.2017న ఉదయం విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి. గౌతంసవాంగ్ ఐ.పి.యస్ గారు పోలీస్ పరేడ్ గ్రౌండు నందు ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి. గౌతంసవాంగ్ ఐ.పి.యస్ గారు మాట్లాడుతూ క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించినచో ప్రాణహాని ఏమి ఉండదని, కనుక ప్రతివారు సంవత్సరానికి ఒక్కసారైనా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు.

ఒమేగా హస్పటల్ వారు మాట్లాడుతూ, ముఖ్యంగా 40 సంవత్సరాలు నిండిన మహిళలు క్రమం తప్పకుండా ప్రతిసంవత్సరం రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష–మెమోగ్రాం మరియు గర్భసంచి ముఖద్వారా పరీక్ష- పాప్సమీర్ పరీక్ష చేయుంచుకోవాలని తెలిపారు.

ఈ వైద్యశిభిరంలో సుమారు 175 మంది పోలీసు కుటుంభసభ్యులు పరీక్షలు చేయించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ మెడికేర్ సెంటర్ డాక్టర్ ప్రసాద్ గారు, హాస్పటల్ ఇన్‌చార్జ్ ఏలియ్యగారు, రోటరీ ప్రతినిధి డాక్టర్ చిలకపాటి రామ్‌చంద్, మరియు ఇతర అధికారులు పాల్గోన్నారు.

---xx---